TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana

**విలేకరులు కావలెను**

తెలంగాణ వాణి

అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 15 సంవత్సరాలుగా ప్రజాదరణ పొందుతున్న ప్రచురితమవుతున్న ప్రముఖ దినపత్రిక తెలంగాణవాణి ప్రజల, పాఠకుల మన్ననలు పొందింది.

1, ఉమ్మడి జిల్లా బ్యూరో ఇంఛార్జీలు
2, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
3, నియోజకవర్గ ఇంఛార్జీలు
4, మండల రిపోర్టర్లు

అనుభవజ్ఞులకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించబడును

సంప్రదించాల్సిన నంబర్లు
9441558369, 9182328292, 9912758107

సంపుటి: 15 సంచిక:186 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్,హైదరాబాద్ మంగళవారం 26-08-2025 పేజీలు :8 వెల,రూ : 2.00

# భారత్ కు తలుపులు తెరిచిన రష్యా



న్యూఢిల్లీ, తెలంగాణవాణి

పాశ్చాత్య దేశాలు వలస విధానాలపై కఠినమైన ఆంక్షలు విధిస్తున్న ఈ తరుణంలో, రష్యా భారతీయ కార్మికులకు నూతన అవకాశాల ద్వారాలను తెరిచింది. పాశ్చాత్య దేశాలు వలస విధానాలపై కఠినమైన ఆంక్షలు విధిస్తున్న ఈ తరుణంలో, రష్యా భారతీయ కార్మికులకు నూతన అవకాశాల ద్వారాలను తెరిచింది. రష్యాలో పరిశ్రమలు వేగంగా విస్తరిస్తుండటంతో, మెషినరీ, టెక్స్‌టైల్స్ వంటి కీలక రంగాలలో నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో రష్యా కంపెనీలు మన భారతీయ కార్మికుల పట్ల ఆసక్తి చూపుతున్నాయి. ఈ పరిణామం భారతీయ వలస కార్మికులకు ఒక కొత్త ఆశను రేకెత్తించడమే కాకుండా, ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసే అవకాశం ఉంది. భారతీయ కార్మికులకు పెరుగుతున్న డిమాండ్ రష్యాలో భారత రాయబారి వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రష్యన్ మార్కెట్లో మన దేశపు కార్మికులకు గణనీయమైన డిమాండ్ ఉంది. భారతీయ కార్మికుల నైపుణ్యం, కష్టపడే తత్వం, అలాగే స్థానిక పరిస్థితులకు సులభంగా అలవాటుపడగల సామర్థ్యం వంటి లక్షణాలు రష్యన్ కంపెనీలను బాగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా మెషినరీ, టెక్స్‌టైల్స్, ఇంజనీరింగ్, కన్స్ట్రక్షన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో నిపుణుల కొరత తీవ్రంగా ఉంది. ఈ రంగాల్లో మెషిన్ ఆపరేటర్లు, టెక్స్‌టైల్ వర్కర్లు, ఇంజనీర్లు వంటి టెక్నికల్ వర్కర్లకు ప్రత్యేకమైన డిమాండ్ కొనసాగుతోంది. ప్రస్తుతం వందల సంఖ్యలో ఉన్న భారతీయ కార్మికుల సంఖ్య త్వరలోనే వేలల్లోకి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. వీసా సౌలభ్యం వలస కార్మికుల నియామకాలపై రష్యా ప్రభుత్వం తన నిబంధనలను సడలించింది. ఈ చట్టపరమైన సడలింపుల వల్ల అనేక రష్యన్ కంపెనీలు భారతీయ కార్మికులను చట్టబద్ధంగా నియమించుకుంటున్నాయి. దీంతో, గతంలో ఎదురైన వీసా, నియామక ప్రక్రియ సమస్యలు తగ్గుతున్నాయి. భారత ప్రభుత్వం కూడా తమ కార్మికుల భద్రత, వీసా సౌకర్యాలు, నివాస ఏర్పాట్లపై రష్యా ప్రభుత్వంతో చర్చలు జరుపుతోంది. దీనివల్ల రష్యాలో పని చేయాలనుకుంటున్న భారతీయ కార్మికులకు సురక్షితమైన వాతావరణం ఏర్పడుతుంది.



# భారత్‌పై ట్రంప్ కు మంట?

వాషింగ్టన్, తెలంగాణవాణి

భారతీయ ఎగుమతులపై భారీ సుంకాలు విధించడమే కాకుండా రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌ను తప్పుపట్టారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌పై విమర్శలు గుప్పించారు. భారతీయ ఎగుమతులపై భారీ సుంకాలు విధించడమే కాకుండా రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌ను తప్పుపట్టారు. ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ వేదికపై పెద్ద ఎత్తున చర్చనీయాంశమయ్యాయి. ట్రంప్ ప్రభుత్వ ఆర్థిక సలహాదారులు పీటర్ నవర్రో, స్కాట్ బెస్సెంట్ వంటి నేతలు కూడా, భారత్ రష్యాకు రెవెన్యూ అందించి యుద్ధాన్ని కొనసాగిస్తున్నదని ఆరోపించారు. %సూశ్రీంశీ =ముఃం% - జగన్ ను ఇరుకున పెట్టేస్తున్న మిథున్ రెడ్డి.. అధినేత ఆలోచనపై సస్పెన్స్ - జైశంకర్ స్పష్టీకరణ అయితే విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈ ఆరోపణలను పూర్తిగా ఖండించారు. భారత్ తన అవసరాలకు మించి ఎప్పుడూ ఆయిల్ దిగుమతి చేయలేదని, అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఉన్నందునే రిఫైనరీల ద్వారా ప్రాసెస్ చేసి యూరప్, అమెరికా వంటి దేశాలకు ఎగుమతి చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయమని మొదటగా సూచించింది అమెరికానేనని ఆయన గుర్తు చేశారు. అమెరికా, యూరప్‌లు రష్యాపై ఆంక్షలు విధించుకోవడంతో ఇబ్బందులు ఎదుర్కొని, చివరికి భారతీయ రిఫైనరీల ఉత్పత్తులను తామే కొనుగోలు చేయాల్సి వచ్చిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ప్రస్తుతం భారత్ ఆయిల్ అవసరాల్లో సుమారు 20-23% ఇరాక్ నుంచి, 16-18% సౌదీ అరేబియా నుంచి, 18-20% రష్యా నుంచి వస్తున్నాయి. అదనంగా 8-10% యూఏఈ, 6-7% అమెరికా, 5-6% నైజీరియా, ఇతర పశ్చిమ ఆఫ్రికా దేశాల నుంచి దిగుమతులు జరుగుతున్నాయి. అంటే భారత్ ఒకే దేశంపై ఆధారపడటం లేదు. దీనికి విరుద్ధంగా చైనా మాత్రం 2024లోనే 108 మిలియన్ టన్నుల రష్యా ఆయిల్, గ్యాస్ దిగుమతి చేసుకుంది. అయినప్పటికీ ట్రంప్ ప్రభుత్వం చైనాపై ఇలాంటి సుంకాలు విధించకపోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం.

# 15 రోజుల్లో 'సార్ ఎమ్మెల్సీ'..
## సీఎం రేవంత్ సంచలన ప్రకటన!

హైదరాబాద్, తెలంగాణవాణి

ముఖ్యమంత్రి హోదాలో ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ)కు వెళ్లారు రేవంత్ రెడ్డి. అదే పెద్ద సంచలనం అనుకుంటే... ఉద్యమాల పురిటి గడ్డ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రి హోదాలో ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ)కు వెళ్లారు రేవంత్ రెడ్డి. అదే పెద్ద సంచలనం అనుకుంటే... ఉద్యమాల పురిటి గడ్డ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు వ్యక్తులు ఉస్మానియా చరిత్రను కాలగర్భంలో కలపాలని చూశారని, తాము మాత్రం 108 ఏళ్ల చరిత్ర ఉన్న యూనివర్సిటీకి దళితుడిని వైస్ చాన్స్ లర్ ను చేశామని అన్నారు. అంతేకాదు.. ఉద్యమ గొంతుక అయిన ఓయూకు సెక్యూరిటీ కూడా లేకుండా వస్తానని.. నిరసనలు తెలిపినా ఏమీ అనబోనని హామీ ఇచ్చారు. ఇటీవలి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల వివాదం నేపథ్యంలోనూ సీఎం రేవంత్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పై మండిపడ్డారు. సెంట్రల్ వర్సిటీలో ఎలాంటి క్రూర మృగాలు లేవని, మానవ రూపంలో మృగాలు అన్నీ ఫాంహౌస్ లోనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అంటే ఓయూ అని, ఓయూ అంటే తెలంగాణ అని కొనియాడారు. దేశ రాజకీయాలను శాసించిన మాజీ ప్రధాని పీవీ, మాజీ సీఎం చెన్నారెడ్డి, కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి వంటి ఎందరో నాయకులు ఇక్కడినుంచే వచ్చారని పేర్కొన్నారు.ఓయూకు మళ్లీ వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద సభ పెడతా తనకు అన్నిటికీ సమాధానం చెప్పే చిత్తశుద్ధి ఉందని, మళ్లీ ఓయూకు వస్తానని, ప్రఖ్యాత ఆర్ట్స్ కాలేజీ వద్ద సభ నిర్వహిస్తానని సీఎం రేవంత్ తెలిపారు. పోలీసులు ఎవరూ రావొద్దని, విద్యార్థులు నిరసనకు దిగినా ఏమీ అనొద్దని అన్నారు. ఈ సభలోనే ఓయూకు సంబంధించిన జీవోలు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ ఎమ్మెల్సీగా ఉంటే తప్పేంటి? ఇటీవలి సుప్రీం కోర్టు తీర్పును పరిశీలనకు తీసుకుంటూ.. తాము 15 రోజుల్లో



ప్రొఫెసర్ కోదండరాంను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తామన్నారు. ఒక ప్రొఫెసర్ ఎమ్మెల్సీగా ఉంటే తప్పేంటని ప్రశ్నించారు. కోదండరాంకు వ్యతిరేకంగా కొందరు కోర్టుకు వెళ్లారని తప్పుబట్టారు.

# పరువు తీసుకోవటంలో హరీశ్ తర్వాతే ఎవరైనా

హైదరాబాద్, తెలంగాణవాణి

పరువు తీసుకోవటంలో హరీశ్ తర్వాతే ఎవరైనా అధికారం చేజారిన తర్వాత అధినేతలకు.. పార్టీ ముఖ్యనేతల్లో మార్పు అకస్మికంగా వచ్చేస్తుంది. అప్పటివరకు తాము చేయని పనుల్ని సైతం అధికారంలో ఉన్నోళ్లు చేయాలని ఆశిస్తారు. %దీఎ: +ఖతీబఖు వీవసఱఖు ఎ 25ూబస్త్ర 2025 10:00ూవీ ూష్ట్రఖ్ఱతీవ%: అధికారం చేజారిన తర్వాత అధినేతలకు.. పార్టీ ముఖ్యనేతల్లో మార్పు అకస్మికంగా వచ్చేస్తుంది. అప్పటివరకు తాము చేయని పనుల్ని సైతం అధికారంలో ఉన్నోళ్లు

2లో



# బంగారు తెలంగాణ బీజేపీతోనే సాధ్యం

**ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వండి.**

**కాంగ్రెస్ కుట్రలో భాగమే ఓటు చోర్ ఆరోపణలు.**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**

నిజామాబాద్ ఆగస్టు 25 ( తెలంగాణ వాణి ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీతోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణ అభివృద్ధి నోచుకోవడం లేదని అయన ఆరోపించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బూత్ స్థాయి సభ్యుల సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బంధు ను రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోయిందని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతులకు రూ. 6 వేలు చెల్లిస్తూ వస్తోందన్నారు.

2లో





# బంగారు తెలంగాణ బీజేపీతోనే సాధ్యం

**ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వండి.**

**కాంగ్రెస్ కుట్రలో భాగమే ఓటు చోర్ ఆరోపణలు.**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**



నిజామాబాద్ ఆగస్టు 25 ( తెలంగాణ వాణి ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీతోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణ అభివృద్ధి నోచుకోవడం లేదని అయన ఆరోపించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బూత్ స్థాయి సభ్యుల సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బంధు ను రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోయిందని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతులకు రూ. 6 వేలు చెల్లెస్తూ వస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మార్పు తీసుకువస్తామని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రజలకు ఎప్పుడు ఇస్తారో వారికే స్పష్టత లేదని అన్నారు. అబద్దాల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ తల్లి లాంటిదని, ఇది ఓట్ చోరీ కాదు రాహుల్ గాంధీ గేమ్ చోరీ అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ కుట్రలో భాగంగానే ఓటు చోర్ అందరూ పనులు చేస్తున్నారని విమర్శించారు.బీజేపీ బిసిలకు 46 శాతం రిజర్వేషన్ కల్పిస్తుందని , కానీరాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు అని చెబుతూ అందులో ముస్లిం లకు 10 శాతం ఇస్తోందని. అంటే 32 శాతమే ఇస్తున్నట్లు బీసీలను మభ్యపెట్టె కుట్ర పన్నుతుందన్నారు.కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ కలిసి బీజేపీ పై తప్పుడు ప్రచారం చేస్తోందని, వీటన్నిటిని తిప్పి కొట్టాల్సిన గురుతర బాధ్యత బిజెపి శ్రేణులపైనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతుందనే భయంతోనే స్థానిక సంస్థలఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందన్నారు. తెలంగాణలో బీ ఆర్ ఎస్ ను చూశాం,,, కాంగ్రెస్ ను చూశాం. ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వండి అంటూ తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా సిట్టింగ్ ఎమ్మెల్యే లు బీజేపీ వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, ఎమ్మెల్సీలు కొమరయ్య, అంజిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, పార్టీ సీనియర్ నాయకులు లోక భూపతిరెడ్డి, మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిల్ రాకతో ఇది మరింత బలపడిన భారత్

టీమ్ ఇండియా టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే చాలా బలంగా ఉంది. భారత్ 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను కూడా గెలుచుకుంది. కానీ అప్పుడు భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించారు. ఆ తర్వాత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వచ్చాడు. యువ భారత జట్టు సిద్ధమైంది. అప్పటి నుంచి భారత్ టీ20లలో మెరుగ్గా రాణిస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. భారత జట్టులో ఒకరితో ఒకరు పోటీ పడే ఆటగాళ్లు ఉన్నారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ జట్టు ఇప్పటికే చాలా బలంగా ఉంది, కానీ ఇప్పుడు శుభ్‌మన్ గిల్ జట్టులోకి రావడంతో ఆసియా కప్‌లో పెద్ద రచ్చ జరగవచ్చు. గిల్ భారత బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేశాడు. భారత ప్లేయింగ్ ఎలెవన్ ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్ కూడా రావచ్చు. ఆ తర్వాత మూడో నంబర్‌లో తిలక్ వర్మ జట్టుకు మంచి స్కోర్ అందించవచ్చు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా పరుగులు వేగవంతం చేసే బ్యాట్స్‌మెన్‌గా ఉంటారు. ఆ తర్వాత రింకు సింగ్, జితేశ్ శర్మ,అక్షర్ పటేల్ పవర్ హిట్టర్‌లుగా కనిపించవచ్చు. ఈ బ్యాటింగ్ లైనప్‌తో భారత్ 8వ నంబర్ వరకు దూకుడుగా బ్యాటింగ్ చేయగలదు. ఆసియా కప్‌లో 20 ఓవర్ల ఆటలో భారత్ మొదటి నుంచీ దూకుడుగా బ్యాటింగ్ చేయవచ్చు.శుభ్‌మన్ గిల్ రాకతో భారత టీ20 జట్టు మరింత దూకుడుగా మారింది. గిల్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. శు భ్‌మన్ గిల్ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 750కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, గతంలో %ఖూూ% 2025లో గిల్ 15 ఇన్నింగ్స్‌లలో 650 పరుగులు చేశాడు. గిల్ బ్యాటింగ్ గణాంకాలు అతనిలో పరుగుల ఆకలిని చూపిస్తున్నాయి. గిల్ ఆసియా కప్‌లో కూడా రాణిస్తే, అప్పుడు ఈ ఆటగాడిని జట్టులో చేర్చుకోవడం భారత్‌కు చాలా లాభదాయకంగా ఉంటుంది.

## ఫ్యాన్ పేజ్‌లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఇష్టపడ్డా

## భారత క్రికెటర్ రింకు సింగ్

భారత క్రికెటర్ రింకు సింగ్ ఇటీవల లోక్?సభ ఎంపీ ప్రియా సరోజ్?తో ఎంగేజ్మెంట్ చేసుకున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి?లో వీళ్ల పెళ్లి ఉండనుంది. అయితే రింకునేమో మైదానంలో సిక్స్?లు బాదుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. మరోవైపు అతడి కాబోయే భార్య ప్రియా ప్రజల కోసం రాజకీయల్లోకి వచ్చి ఎంపీ అయ్యింది. 2022 ఐపీఎల్?లో మ్యాచ్ సందర్భంగా ప్రియను తొలిసారి చూసినట్లు రింకూ తెలిపారు. మ్యాచ్ కోసం ప్రియ ముంబయికి వచ్చినప్పుడు ఓ ఫ్యాన్ పేజ్?లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఆమెను ఇష్టపడినట్లు తెలిపాడు. అలా తనకు ఆమెపై ప్రేమ మొదలైందని వెల్లడించాడు. చూడగానే ఆమెనే తనకు సరైన భాగస్వామి అనిపించిందని, కానీ ఆ విషయం చెప్పడానికి ధైర్యం సరిపోలేదని అన్నాడు. కొన్ని రోజుల తర్వాత తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోలను ప్రియ లైక్ చేసినట్లు గుర్తించాడట. అప్పుడు ప్రియకు మెసేజ్ చేసినట్లు చెప్పాడు.ఇక అప్పటి నుంచి ఆమెతో రోజూ మాట్లాడేవాడని అన్నాడు. ఇరువురు ఫోన్లో ప్రతిరోజు మాట్లాడుకునేవాళ్లట. అలా కొంత కాలం తర్వాత పెళ్లి చేసుకోవాలనే ఆలోచనకు వచ్చినట్లు పేర్కొన్నాడు. అనంతరం ప్రియ ఎంపీ అయ్యారు. ఆమె ఎంపీ అయ్యాక కూడా తమ మధ్య ఉన్న ప్రేమలో మాత్రం మార్పు రాలేదని రింకూ తెలిపాడు.అయితే ఎంపీగా ఆమె ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం పని చేయడం, పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడం, మరోవైపు తాను కూడా వరుస క్రికెట్ మ్యాచ్?లతో బిజీగా ఉండడం వల్ల ఇద్దరికీ సరదాగా మాట్లాడుకోడానికి సమయం దొరికేది కాదని అన్నాడు. అందుకే రాత్రి వేళల్లోనే కాసేపు మాట్లాడుకుంటామని పేర్కొన్నాడు. అలాగే కెరీర్ పరంగా అవసరమైన సమయంలో సలహాలు, సూచనలు ఇచ్చిపుచ్చుకుంటామని రింకూ అన్నాడు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. ఆమె తండ్రికి సుదీర్ఘమైన రాజకీయ నేపథ్యం ఉంది. పలుమార్లు ఎమ్మెల్యే, ఎంపీగా సేవలు అందించారు. 2022లో ఆమె తండ్రి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ప్రియా ప్రచారంలో చురుగ్గా పాల్గొని అందరి దృష్టిలోకి వచ్చారు.

...........

## శుభ్‌మన్ గిల్ కు వైరల్ ఫీవర్

### దులీప్ ట్రోఫీకి దూరం

### ఆసియా కప్?కు కూడా డౌటే..?

2025 ఆసియా కప్ ముంగిట టీమ్ఇండియా అభిమానులకు ఆందోళన కలిగించే వార్త. ఇటీవల ఇంగ్లాండ్?తో టెస్టు సిరీస్?లో దుమ్మురేపిన యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్? అనారోగ్యం బారిన పడినట్లు తెలుస్తోంది. దీంతో గిల్ ఐదు రోజుల్లో ప్రారంభం కానున్న దులీప్ ట్రోఫీకి దూరం కానున్నాడని వార్తలు వస్తున్నాయి. దీంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు.తాజాగా గిల్ వైరల్ ఫీవర్ బారిన పడ్డాడట. ప్రస్తుతం అతడు ఛండీగఢ్?లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అతడి బ్లడ్ శాంపిల్స్ టెస్టు కోసం పంపారట. రిపోర్ట్ కూడా ఇప్పటికే బీసీసీఐ వద్దకు చేరినట్లు సమాచారం. దీంతో అతడికి దులీప్ ట్రోఫీ నుంచి మినహాయింపు ఇచ్చినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఈ టోర్నీలో గిల్ నార్త్ జోన్ జట్టుకు కెప్టెన్?గా వ్యవహరించాల్సి ఉంది. అయితే గిల్ గైర్హాజరీ వల్ల ఇప్పుడు జట్టును వైస్ కెప్టెన్?గా ఉన్న అంకిత్ కుమార్ సారథిగా వ్యవహరించే ఛాన్స్ ఉంది. అలాగే గిల్ స్థానంలో శుభమ్ రోహిల్లా జట్టులో ఆడనున్నాడు.మరోవైపు, ఆసియా కప్ కోసం బీసీసీఐ ఇప్పటికే టీమ్ఇండియా జట్టును ప్రకటించింది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 09న టోర్నీ ప్రారంభం కానుంది. ఈ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్?కాగా, గిల్?ను సెలక్షన్ టీమ్ వైస్ కెప్టెన్?గా నియమించింది. ఈ టోర్నీ కోసం టీమ్ఇండియా వచ్చే నెల తొలి వారంలోనే దుబాయ్?కు వెళ్లనుంది. అక్కడ 5న తేదీన తొలి ట్రైనింగ్ సెషన్ జరగనుంది. అప్పటిలోగా గిల్ పూర్తిగా కోలుకుంటే ఎలాంటి సమస్య లేకుండా ట్రైనింగ్?లో పాల్గొంటాడు. అయితే ప్రస్తుతం దులీప్ ట్రోఫీ ఆడడం లేదు. ఆసియా కప్?కు ఇంకో రెండు వారాల సమయం ఉంది. గిల్ ప్రస్తుతం వైరల్ ఫీవరే కాబట్టి, ఈ గ్యాప్?లో కోలుకునే ఛాన్స్ ఉంది. అందుకే ఆసియా కప్‌కు గిల్? దూరం అయ్యే అవకాశాలు చాలా తక్కువ. ఏం జరుగుతుందో చూడాలి మరి!గిల్?తోపాటు మరో ఇద్దరు స్టార్ ప్లేయర్లు కూడా దులిప్ ట్రోఫీ నుంచి తప్పుకునే ఛాన్స్ ఉంది. పేస్ బౌలర్లు అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా ఈ ఇద్దరు కూడా ఆసియా కప్ టోర్నమెంట్?కు ఎంపికయ్యారు. దీంతో ఈ ఇద్దరూ దులీప్ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్?లకు మాత్రమే అందుబాటులో ఉంటారు. ఆ తర్వాత ఆసియా కప్ కోసం దుబాయ్ వెళ్లిపోతారు.

**ఆసియా కప్?కు భారత్? జట్టు**

సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి , కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్, హర్షిత్ రానా, రింకూ సింగ్

...

## చైనీస్, జపానీస్, థాయ్ ఫుడ్

## అలవాటు చేసింది సచినే

### భారత మాజీ ఓపెనింగ్ బ్యాటర్? వీరేంద్ర సెహ్వాగ్



భారత క్రికెట్‌లో కొందరు ఆటగాళ్లు మైదానంలోనే కాదు, బయట కూడా గొప్ప ప్రభావం చూపించారు. ఒక తరానికి స్ఫూర్తి నింపిన వారిలో కొందరు స్టార్ ప్లేయర్స్ అగ్రస్థానం దక్కించుకున్నారు. లెజండరీ ప్లేయర్స్ ఆట చూసి బ్యాట్ పట్టినవారు ఎంతమందో. ఇక వీరేంద్ర సెహ్వాగ్ కూడా అలానే వచ్చారట. ఇక ఇటీవల అతను ఓ ఇంటర్వ్యూలో చెప్పిన ఓ విషయమైతే ఇప్పుడు ఫ్యాన్స్‌లో చర్చనీయాంశమైంది. కొన్ని విషయాలు ఒక స్టార్ క్రికెటర్ చెప్పకపోతే తెలిసేది కాదని అన్నాడు. వీరేంద్ర సెహ్వాగ్‌కి భారత క్రికెట్‌లో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఓపెనింగ్ బ్యాటర్?గా అతని రాక, అటాక్ స్టైల్‌తో మ్యాచ్ ఫ్లో ను మార్చేశాడు. 1999లో టీమ్‌ఇండియా తరఫున వన్డే డెబ్యూ చేసిన సెహ్వాగ్ 2001లో టెస్ట్ క్రికెట్‌లోనూ అరంగేట్రం చేశారు. చాలా తక్కువ సమయంలోనే అత్యుత్తమ ఓపెనర్ అని పిలిపించుకునే స్థాయికి చేరుకున్నాడు. సెహ్వాగ్‌కి ప్రత్యేకత ఏమిటంటే తొలి బంతి నుంచే బౌలర్లపై దాడి చేయడం. టెస్టుల్లో కూడా అదే స్టైల్‌ను కొనసాగించి, మూడు ట్రిపుల్ సెంచరీలు సాధించిన రేర్ అచీవ్‌మెంట్ ఆయనకే దక్కింది. 2008లో చెన్నైలో దక్షిణాఫ్రికా జట్టుపై చేసిన 319 పరుగులు ఇప్పటికీ అభిమానులకి గుర్తుంటాయి. వన్డేల్లో రికార్డులు మరింత ప్రత్యేకం. 2011లో ఇండోర్‌లో వెస్టిండీస్‌పై 219 పరుగులు చేసి, వన్డే క్రికెట్‌లో డబుల్ సెంచరీ చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కి కెప్టెన్‌గా వ్యవహరించి, తన అగ్రెసివ్ శైలి చూపించాడు. 2015లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించే వరకు సెహ్వాగ్ భారత్ తరఫున 104 టెస్టులు, 251 వన్డేలు ఆడాడు. మొత్తం మీద సెహ్వాగ్ ఆట శైలి కొత్త తరానికి స్ఫూర్తిగా మారింది. "ఫియర్‌లెస్ బ్యాటర్" అంటే ముందుగా గుర్తుకొచ్చే పేరు సెహ్వాగ్‌దే. సెహ్వాగ్ ఎప్పుడూ సచిన్‌ను తన రోల్ మోడల్‌గా భావించేవారు. మైదానంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా ఆయన వద్ద నుంచి ఎన్నో నేర్చుకున్నానని చెబుతాడు. "సచిన్ దేవుడి లాంటి వ్యక్తి. నేను క్రికెట్ ఆడటానికి కారణం ఆయనే. 2001 నుంచి 2005 వరకూ ఆయన వెనకడుగు వెయ్యకపోతే నేనూ అడుగు వెయ్యలేదు. ఆయన చెప్పినట్టే నడిచాను. పబ్లిక్‌లో ఎలా ప్రవర్తించాలి, ఎలా మాట్లాడాలి, ఎలా తినాలి అన్నది సచిన్ దగ్గరే నేర్చుకున్నా" అని ఆయన చెప్పడం విశేషం. వన్డే క్రికెట్‌లో ఒక దశకంపాటు అభిమానులకు సచిన్ సెహ్వాగ్ ఓపెనింగ్ జోడీ ఫ్యాన్స్ కు కనులవిందుగా నిలిచింది. వేగంతో స్కోరు బోర్డ్‌ను ముందుకు పరుగుల పెట్టించిన ఈ జంట ఎన్నో రికార్డులు సాధించింది. వారి అనుబంధం కేవలం బ్యాటింగ్‌కే పరిమితం కాలేదు. ఒకసారి సచిన్, సెహ్వాగ్‌ను చైనీస్, జపనీస్, థాయ్ ఫుడ్ తినడానికి తీసుకెళ్లారని ఆయన స్వయంగా చెప్పారు. "ఆ సమయంలో ఆ వంటకాల గురించి నాకు ఏమాత్రం ఐడియా లేదు. కానీ సచిన్ మొదటిసారి తీసుకెళ్లి పరిచయం చేశారు. అప్పటి నుంచి ఆ అనుభవం నాకు గుర్తుండిపోయింది. నాకు తొలిసారి చైనీస్, జపానీస్, థాయ్ ఫుడ్ అలవాటు చేసింది ఆయనే" అని సెహ్వాగ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది.ఇక క్రికెట్‌లో కొత్త తరం గురించి కూడా సెహ్వాగ్ తన అభిప్రాయాన్ని చెప్పారు. ప్రస్తుతం యువ ఆటగాళ్లు టీమ్‌ఇండియా కోసం ఆడే ముందు ఐపీఎల్‌ను ప్రాధాన్యంగా చూస్తున్నారని, కానీ దానిలో తప్పేమీ లేదని అన్నారు. ఐపీఎల్ ద్వారా యూసుఫ్ పఠాన్, జడేజా, హార్దిక్ పాండ్య, బుమ్రా వంటి ఆటగాళ్లు బయటకొచ్చి భారత్ జెర్సీ ధరించారని ఆయన గుర్తు చేశారు. అంటే ఐపీఎల్ నుంచి టీమ్‌ఇండియా దారి తప్పు కాదని ఆయన అభిప్రాయం.

..........

## ప్రపంచ క్రికెట్‌లోనే అత్యంత దురదృష్టవంతుడిగా రికార్డ్

ప్రపంచంలో 24 గంటల్లో 3 సార్లు ఔట్ అయిన దురదృష్టవంతుడైన బ్యాటర్ ఒకరున్నారు. ఇది ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ఆశ్చర్యకరమైన రికార్డు. క్రికెట్‌లో ఒక బ్యాట్స్‌మన్ అదృష్టం చాలా దారుణంగా ఉండటం వల్ల 24 గంటల్లో 3 సార్లు ఔట్ కావడం జరిగిపోయింది. పాకిస్తాన్ బ్యాటర్ ఉమర్ అక్మల్ 30 నవంబర్ 2015, 1 డిసెంబర్ 2015 మధ్య 24 గంటల్లోనే ఈ ఆశ్చర్యకరమైన రికార్డును సృష్టించాడు. ఉమర్ అక్మల్ 24 గంటల్లో 3 సార్లు ఔట్ అయ్యాడు. ఉమర్ అక్మల్ ఈ రికార్డు గురించి చాలా తక్కువ మందికి తెలుసు. 2015 నవంబర్ 30న ఇంగ్లాండ్‌తో జరిగిన షార్జా టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఉమర్ అక్మల్ 4 పరుగులు చేసిన తర్వాత ఔట్ అయ్యాడు. ఈ సమయంలో ఉమర్ అక్మల్ 9 బంతులు ఎదుర్కొని 4 పరుగులు చేశాడు. క్రిస్ జోర్డాన్ చేతిలో ఇంగ్లాండ్ ఆఫ్ స్పిన్నర్ మోయిన్ అలీ చేతిలో ఉమర్ అక్మల్ క్యాచ్ అవుట్ అయ్యాడు. పాకిస్తాన్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన ఈ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ టై అయింది. ఆ తర్వాత సూపర్ ఓవర్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఉమర్ అక్మల్ అదృష్టం చాలా దారుణంగా ఉండటంతో ఈ మ్యాచ్‌లో కూడా అతను సూపర్ ఓవర్‌లో ఔట్ అయ్యాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన ఈ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో సూపర్ ఓవర్‌లో ఉమర్ అక్మల్ 1 పరుగు తర్వాత ఔట్ అయ్యాడు. ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ క్రిస్ జోర్డాన్ సూపర్ ఓవర్‌లో ఉమర్ అక్మల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. పాకిస్తాన్‌తో జరిగిన ఈ ఉత్కంఠభరితమైన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ సూపర్ ఓవర్‌లో విజయం సాధించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన ఈ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ జరిగిన 24 గంటల్లోనే, బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ 2025లో చిట్టగాంగ్ వైకింగ్స్ జట్టు తరఫున ఉమర్ అక్మల్ బ్యాటింగ్‌కు దిగాడు.బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ 2025లో చిట్టగాంగ్ వైకింగ్స్ వర్సెస్ రంగ్‌పూర్ రైడర్స్ మధ్య జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో ఉమర్ అక్మల్ చరిత్రలో చెత్త రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో కూడా ఉమర్ అక్మల్ 1 పరుగు చేసి ఔటయ్యాడు. బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్ ఉమర్ అక్మల్‌ను ఔట్ చేశాడు. షకీబ్ అల్ హసన్ ఉమర్ అక్మల్‌ను వికెట్ కీపర్ మహ్మద్ మిథున్ క్యాచ్ అవుట్ చేశాడు. ఈ విధంగా, ఉమర్ అక్మల్ 24 గంటల్లో 24 సార్లు అవుట్ అయిన ప్రపంచంలోనే మొదటి బ్యాట్స్‌మన్ అయ్యాడు.

...

## ఇమ్రాన్ తాహిర్ అద్భుత బౌలింగ్

కరేబియన్ ప్రీమియర్ లీగ్ 2025 తొమ్మిదవ మ్యాచ్‌లో, గయానా అమెజాన్ వారియర్స్ ఆంటిగ్వా, బార్బుడా ఫాల్కన్స్‌పై 83 పరుగుల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. గయానాకు చెందిన 46 ఏళ్ల అనుభవజ్ఞుడైన ఆటగాడు అద్భుతంగా ప్రదర్శన ఇవ్వడం ద్వారా తన జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ స్పిన్నర్ ఫాల్కన్స్ జట్టులోని సగం మందిని కేవలం 24 బంతుల్లోనే పెవిలియన్‌కు పంపాడు. గయానా అమెజాన్ వారియర్స్ కెప్టెన్ ఇమ్రాన్ తాహిర్ అద్భుతంగా బౌలింగ్ చేసి ఫాల్కన్స్ జట్టును మోకరిల్లేలా చేశాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన అమెజాన్ వారియర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది. షాయ్ హోప్ 54 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 82 పరుగులు చేయగా, అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మన్ షిమ్రాన్ హెట్మెయర్ కేవలం 26 బంతుల్లో 65 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతను తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో రాణించాడు. దీంతో పాటు, రొమారియో షెఫర్డ్ 8 బంతుల్లో 25 పరుగులతో అజేయంగా నిలిచాడు. షెఫర్డ్ తన ఇన్నింగ్స్‌లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో అజేయంగా నిలిచాడు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆంటిగ్వా, బార్బుడా ఫాల్కన్స్ జట్టు కేవలం 128 పరుగులకే ఆలౌట్ అయ్యాయి. అమెజాన్ వారియర్స్ తరఫున కెప్టెన్ ఇమ్రాన్ తాహిర్ ఘోరంగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో 21 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో అతను ఒక మెయిడెన్ ఓవర్ కూడా వేశాడు. షకీబ్ అల్ హసన్, ఇమాద్ వసీం, ఒసామా మీర్, షమర్ స్ప్రింగర్, ఒబెద్ మెక్కాయ్ వికెట్లను తాహిర్ పడగొట్టాడు. టీ20 క్రికెట్‌లో ఇది అతనికి నాలుగో 5 వికెట్ల పడగొట్టడం. ఈ మ్యాచ్‌లో ఆంటిగ్వా, బార్బుడా ఫాల్కన్స్ బ్యాట్స్‌మెన్ చాలా పేలవంగా బ్యాటింగ్ చేశారు. కరీమా గోర్ జట్టు తరఫున 31 పరుగులు చేయగా, బెవాన్ జాకబ్స్ 26 పరుగులు చేశారు. ఫాబియన్ అలెన్ 22 పరుగులు చేశాడు. ఇది కాకుండా, ఏ బ్యాట్స్‌మెన్ కూడా క్రీజులో నిలవలేకపోయారు. ఇమ్రాన్ తాహిర్ తప్ప, గయానా తరఫున రొమారియో షెఫర్డ్, డ్వేన్ ప్రిటోరియస్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. గుడకేష్ మోతి ఒక వికెట్ తీశారు. గయానా అమెజాన్ వారియర్స్ వరుసగా రెండో మ్యాచ్ గెలిచింది. ఈ సీజన్‌లో అమెజాన్ వారియర్స్ ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. అంతకుముందు, వారు సెయింట్ కిట్స్, నెవిస్ పేట్రియాట్స్‌లను ఓడించారు. 4 పాయింట్లతో, ఆ జట్టు పాయింట్ల పట్టికలో రెండవ స్థానంలో ఉండగా, ఆంటిగ్వా 5 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

....

## భారత సపోర్ట్ స్టాఫ్‌పై వేటు

## మసాజ్ థెరపిస్ట్ రాజీవ్ కుమార్ తొలగింపు

ఆసియా కప్ 2025 టోర్నీకి ముందు భారత సపోర్ట్ స్టాఫ్‌పై వేటు పడింది. గత 15 ఏళ్లుగా జట్టుకు సేవలు అందిస్తున్న మసాజ్ థెరపిస్ట్ రాజీవ్ కుమార్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) తప్పించింది. ఈ నిర్ణయం వెనుక గౌతం గంభీర్ ఉన్నాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ సారథ్యంలోనూ రాజీవ్ కుమార్ తన సేవలను జట్టుకు అందించాడు. అయితే ఈ నిర్ణయంపై బీసీసీఐ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. 'రాజీవ్‌కుమార్ కాంట్రాక్ట్‌ను పొడగించకూడదని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టీమ్‌మేనేజ్‌మెంట్ రికమెండ్ చేసిన ఓ మసాజర్‌ను బోర్డు నియమించింది.'అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. జట్టుతో పాటు ఎక్కువ కాలం పాటు కొనసాగిన సహాయక సిబ్బందితో ఆశించిన ఫలితాలు రావని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు గంభీర్ తనకు నచ్చిన మసాజర్‌ను జట్టులోకి తీసుకురావడానికి రాజీవ్‌ను తప్పించాడనే వాదన వినిపిస్తోంది. రాజీవ్‌కుమార్‌కు జట్టుతో మంచి అనుబంధం ఉంది. పేసర్లకు చాలా మద్దతుగా నిలిచాడని చెబుతారు. ఆటగాళ్లతో స్నేహపూర్వకంగా ఉంటాడని.. గతంలో షమీ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది.గతంలో అరున్ కనడే అనే మసాజ్ థెరపిస్ట్‌ను కూడా బీసీసీఐ పక్కన పెట్టింది. ఇక ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌ను కూడా వెళ్లిపోవాలని సూచించినా మళ్లీ యూటర్న్ తీసుకొని అతనికి మరోసారి అవకాశం కల్పించారు.

## ప్రాక్టీస్ ప్రారంభించిన విరాట్ కోహ్లీ



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రాక్టీస్ ప్రారంభించాడు. టీ20, టెస్ట్ ఫార్మాట్‌లకు వీడ్కోలు పలికిన కోహ్లీ.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలోనే భారత జట్టు తరఫున వన్డేల్లో పునరాగమనం చేసేందుకు కోహ్లీ కసరత్తు చేస్తున్నాడు. ఆస్ట్రేలియాతో మూడువన్డేల సిరీస్‌తో కోహ్లీ రీఎంట్రీ ఇవ్వనున్నాడు. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా వేదికగా ఈ సిరీస్ జరగనుంది. ఐపీఎల్ 2025 సీజన్ తర్వాత ఆటకు దూరంగా ఉన్న విరాట్ కోహ్లీ.. మళ్లీ ఆటపై పట్టు పెంచుకునేందుకు ముందుగానే సన్నాహకాలు ప్రారంభించాడు. లార్డ్స్ వేదికగా ఇండోర్ నెట్స్‌లో రెండు గంటలపాటు బ్యాటింగ్ సాధన చేశాడు. స్పిన్, ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. కోహ్లీతో పాటు రోహిత్ శర్మ కూడా వన్డేల్లోనే కొనసాగుతున్నాడు. 2027 వన్డే ప్రపంచకప్ వరకు వీరిద్దరూ టీమ్‌లో కొనసాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే దీనిపై ప్రస్తుతానికి అనిశ్చితి నెలకొంది. వారి వయసు రీత్యా వన్డే ప్రపంచకప్ ఆడటం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటిస్తారనే ప్రచారం కూడా మొదలైంది. అయితే ఈ వాదనను తాజాగా బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా ఖండించాడు. ఓ ఇంటర్వ్యూలో రాజీవ్ శుక్లా మాట్లాడుతూ.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఇంకా వన్డే క్రికెట్ ఆడుతున్నారని, కాబట్టి వారి వీడ్కోలు గురించి ఇప్పుడే ఆలోచించాల్సిన అవసరం లేదని తెలిపారు. "వారు ఇంకా రిటైర్మెంట్ తీసుకోలేదు కదా? రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ వన్డేలు ఆడుతున్నారు. వారు రిటైర్ కానప్పుడు మీరు వారి వీడ్కోలు గురించి ఎందుకు చింతిస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు చాలా ఫిట్‌గా ఉన్నారని, మంచిగా రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.



## ఇష్ట రాజ్యాంగ టోకెన్స్ ఇస్తున్న వ్యవసాయ అధికారులు

సైదాపూర్: ఆగస్ట్ :25( తెలంగాణ వాణి విలేకరి )

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం బొమ్మకల్ విశాల సహకార పరపతి సంఘం సొసైటీ కి యూరియా లారి వస్తుంది అన్న విషయం తెల్సుకొన్న రైతులు దాదాపు 3 గంటల తరబడి లైన్ లో నిల్చుండగా రైతులు మాట్లాడుతూ మండల వ్యవసాయ ఉన్నత అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు కలసి యూరియా టోకెన్స్ పంపిణి చేయూ సందర్భంగా యూరియా లారి లో 300 బస్తాలు వస్తున్నాయి ఇందులో అమ్మానాగుర్తికి 50 ప్రత్యేక టోకెన్స్ అని రైతుల మధ్య వాగ్వాదం జరిగింది అమ్మనా గుర్తు గ్రామానికి 50 ప్రత్యేకగా టోకెన్స్ ఇవ్వడం పై తోపులాట ఘర్షణ రైతుల మధ్య చర్చనియాంశం గా మారింది మిగుతా 100 టోకెన్స్ జనరల్ లైన్ లో ఉన్నవారికి అని చెప్పినారు. అమ్మానాగుర్తి కి ప్రత్యేక టోకెన్స్ తో పాటు తిరిగి జనరల్ టోకెన్స్ అందడం తో గంటల తరబడి లైన్లో ఉన్న రైతులు ఆగ్రహం కి లోన్ కావడం జరిగింది ఇదిక్కడి రిజర్వేషన్ రా బాబు అంటూ ఒక్క అమ్మమనాగుర్తి గ్రామ వారే రైతుల మిగతావారు రైతులా..మేము కదా అంటూ అసహనం వ్యక్తం చేసిన ఘటన బొమ్మకల్ గ్రామంలో చోటు చేసుకుంది వ్యవసాయ విస్తరణ అధికారులు మాత్రం తమ పని తాము చేస్తున్నాం అంటున్నారు కనీసం మనషికి ఒక్క బస్తా అన్న ఇవ్వండి అని వేడుకొన్న వినడం లేదు ఈ వ్యవసాయ విస్తరణ అధికారుల తీరు పై మండిపడుతున్న రైతులు వ్యవసాయ అధికారుల తీరు మార్చుకోవాలి అని రైతులు హెచ్చరించారు

## విశ్వశాంతి కోసం నిరంతరం కృషి చేస్తున్న బ్రహ్మాకుమారీల సేవలు ప్రశంసనీయం




జగిత్యాల: ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి)

విశ్వశాంతి కోసం ధర్మం కోసం నిరంతరం కృషి చేస్తున్న బ్రహ్మాకుమారీల సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే దా సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బ్రహ్మాకుమారిలు, ఇండియన్ రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా శాంతి ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న బ్రహ్మాకుమారీల సేవలను కొనియాడారు. రక్తదానం చేద్దాం విలువైన ప్రాణాలను కాపాడుదాం అన్న నినాదంతో బ్రహ్మాకుమారీలు విశ్వబంధుత్వ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం పట్ల ఎలాంటి అపోహలు ఉండరాదని రక్తమును ఉత్పత్తి చేయలేమని రక్తము ఇతరులకు దానం చేయడం వలన సమాజ సేవ అవుతుందే తప్ప ఆరోగ్యపరమైనటువంటి ఎలాంటి అవరోధాలు ఉండవని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బ్రహ్మాకుమారీల సమాజం ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహిస్తున్నారని ఇది సమాజానికి ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. మౌంట్ అబూ కేంద్రంగా విశ్వవ్యాప్తంగా బ్రహ్మాకుమారీలు సామాజిక సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, రోటరీ క్లబ్ బాధ్యులు టీవీ సూర్యం, రక్త దాతలు బ్రహ్మాకుమారి సమాజం సోదర సోదరీలు పాల్గొన్నారు.

## ధనకుంటపై విచారణ



డిండి ఆగస్టు 25
( తెలంగాణ వాణి ప్రతినిధి )

డిండి మండల కేంద్రంలో 14 వ సర్వే నంబరులో ఆక్రమణకి గురైన ధనకుంట శిఖం భూమి విషయంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ , నీటి పారుదల శాఖ డి.ఈ శ్రీనివాస్, సర్వేయర్ ముత్తయ్య ల ఆధ్వర్యంలో సోమవారం విచారణ చేపట్టారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో ఎఫ్.టి.ఎల్ 7.10 ఎకరాలుగా తేలిందని నీటి పారుదల శాఖ డి.ఈ వెల్లడించగా స్థానిక రైతులు మండిపడ్డారు. అలుగును ధ్వంసం చేసి శిఖం భూమి మొత్తం పెద్ద పెద్ద యంత్రాలు ఉపయోగించి చదును చేసిన తరువాత అలుగును అత్యంత తక్కువ ఎత్తులో పెట్టి ఎఫ్.టి.ఎల్ గా ఫిక్స్ చేశారని, గ్రామ నక్షలో 1986వ సంవత్సరం వరకు ఉన్న పహాణిలలో 25.19 ఎకరాలను శిఖం భూమిగా స్పష్టంగా పేర్కొన్నప్పటికి నీటి పారుదల శాఖ అధికారులు ఆక్రమణదారులతో కుమ్మక్కై ఎఫ్.టి.ఎల్ తక్కువ విస్తీర్ణంలో ధ్రువీకరణ చేస్తున్నారని, హైకోర్టును సైతం పక్కదోవ పట్టిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 8 అడుగుల ఎత్తు ఉన్న అలుగును పూర్తిగా ధ్వంసం చేసి ప్రస్తుతం 3 అడుగులకు చేర్చారని, ప్రస్తుతం ఉన్న ధ్వంసం అయిన అలుగును బట్టి ఎలా ఎఫ్.టి.ఎల్ ఫిక్స్ చేస్తారని గ్రామస్థులు మండిపడ్డారు. ఆక్రమణదారులు ధ్వంసం చేసిన అలుగు, తూము మరియు కుంట కట్టను, వృథాగా పోతున్న వరద నీటిని పరిశీలించిన తహసీల్దార్ రెవెన్యూ రికార్డులు పరిశీలించి త్వరలో మరొక సర్వే నిర్వహించి హైకోర్టుకు నివేదిక ఇస్తామని వెల్లడించారు.

## మట్టి వినాయకులను పంపిణీ

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరువు:ఆగస్టు25 (తెలంగాణ వాణి ప్రతినిది) హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగ వెనుక ఒక పరమార్థం దాగి ఉందని, వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.వినాయక చవితిని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సాయిబాబా నగర్ కాలనీలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు.

## బక్రి చెప్యాల విద్యార్థుల స్ఫూర్తి



సిద్దిపేట ఆగస్టు:25(తెలంగాణ వాణి ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా బక్రి చెప్యాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంస్కృతిక వనరుల కేంద్రం ఉపాధ్యాయులైన మామిడి పూర్ణచందర్ రావు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను సృజనాత్మకంగా వివిధ రకాల ఆకృతులతో అందంగా తయారుచేసి అబ్బురపరిచారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులైన దారం నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడంతో పాటు సంస్కృతిని పరిరక్షించినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులైన సుహాసిని, శ్రీశైలం ,రమాదేవి, సునీత శ్రీనివాస్ ,లక్ష్మయ్య, ఆంజనేయులు సరిత పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న జ్యోతి పండాల్



జహీరాబాద్/మొగుడంపల్లి: ఆగస్టు 25(తెలంగాణ వాణి ప్రతినిధి)

బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గా ఉన్న నౌబాద్ జగన్ కి బిజెపి సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీగా నియమించిన సందర్భంగా, సోమవారం రోజు మొగుడంపల్లి లో తాజా మాజీ జడ్పిటిసి మోహన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్, సోషల్ మీడియా కన్వీనర్ జగన్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించడం జరిగింది.అలాగే మొగుడంపల్లి మండల అధ్యక్షురాలు శ్రీలత శ్రీకాంత్ నేతృత్వంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి విజయ మోహన్ రెడ్డి మరియు జగన్ తో ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జగన్, సీనియర్ నాయకులు రామన్న, జ్యోతి పండాల్ మల్లికార్జున స్వామి, జై కృష్ణ, జగన్నాథ్, ప్రధాన కార్యదర్శులు నాందేవ్, శ్రీనివాస్, గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ రవీందర్, రూప్సింగ్, మధు, ఉమేష్ లాల్, రవి, వెంకట్, పాండు, రమేష్, అనిల్, కళాకార్, సుధాకర్, నాగయ్య స్వామి, సుభాష్, సయ్యద్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



డిండి ఆగస్టు 25( తెలంగాణ వాణి ప్రతినిధి)

డిండి మండల పరిధిలో టీ- గౌరారం దొంతినేని హనుమంతరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2011-2012 బ్యాచ్ పూర విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. విద్యార్థులు అలనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీష్ బుచ్చయ్య జీవరతనం భాను మురళి కవిత కుతుబుద్దీన్ నరేందర్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ ఫిరాయింపుల వ్యాఖ్యలపై కేటీఆర్ పై మండిపడ్డ ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట ఆగస్టు: 25(తెలంగాణ వాణి విలేకరి)

పార్టీ పిరాయింపు లపైన కేటిఆర్ మాట్లాడటం అంటే వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్ర లు వెళ్ళినట్లు ఉంది అనిపదేళ్ల పాటు అత్యంత నిర్లజ్జగా పార్టీ ఫిరాయింపు లు చేసిన కేటీఆర్ ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నాడు.పార్టీ మారిన ఎం ఎల్ ఏ లు రాజీనామా చేయాలని అడిగే నైతిక హక్కు కేటీఆర్ కు లేదు 10 ఏళ్ల లో 60 మంది కి ఎంఎల్ ఏ లు,ఎంఎల్సీ లను చేర్చుకున్నప్పుడు ఎందుకు రాజీనామా చేయించ లేదుఎందుకు పార్టీ లకు పార్టీ లను బీఆర్ ఎస్ లో విలీనం చేసుకున్నావ్ ఆనాడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదాఉప ఎన్నికలు వచ్చినా గెలిపించే దమ్ము మా సీఎం రేవంత్ రెడ్డి కి ఉంది.నీ దమ్ము ఏమిటో స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచి చూపించు.స్థానిక సంస్థల ఎన్నికలను రెఫరెండంగా మేము భావిస్తాంనీకు దమ్ము ధైర్యం ఉంటే ఛాలెంజ్ చేయి భవిషత్ లో నీకు,నీ అయ్యకు రాజకీయ సన్యాసం ఖాయం అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మీద ఆరోపణలు చేయడం సరికాదు



డిండి ఆగస్టు 25( తెలంగాణ వాణి ప్రతినిధి )

డిండి మండలంలోని సింగరాజు పల్లి, ఎర్రగుంటపల్లి గ్రామాలలో జరిగిన గొడవలకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని మండల బ్లాక్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు తెలియజేశారు. వ్యక్తిగత కక్షలు, కుటుంబ తగాదాలను కాంగ్రెస్ పార్టీకి పోయడం సరికాదన్నారు. ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు మరోసారి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి ఖలీమ్ ప్రవీణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తుల ఆహ్వానం



డిండి

డిండి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం( ఎన్ ఎఫ్ బి ఎస్ ) కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటన తెలిపారు. ఈ పథకం కింద 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద మరణించినట్లయితే బాధిత మహిళా కుటుంబానికి 20000 రూపాయలు ఆర్థిక సాయం అందుతుంది. ఏప్రిల్ ఒకటి 2017 తర్వాత కుటుంబ పెద్ద మరణించి ఉన్నవారు ఈ పథకానికి అర్హులు.

## కుషాయిగూడలో ఘనంగా జి జి కన్వెన్షన్ ప్రారంభం

### సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, సింగిరెడ్డి శిరీష, పజ్జూరి పావని రెడ్డి




కాప్రా, తెలంగాణ వాణి, ఆగస్టు 25 :

కుషాయిగూడ పట్టణంలోని జి జి కన్వెన్షన్ హాల్ సింగిరెడ్డి శిరీష కార్పొరేటర్ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్స్ బొంతూ శ్రీదేవి, సింగిరెడ్డి శిరీష సోమేశ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాజ్జూరి పావని మణిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుషాయిగూడ పట్టణంలో ఇలాంటి ఫంక్షన్ హాల్ ఉండడం ఇక్కడ ప్రజలందరికీ ఆనందదాయకమని అన్నారు. సామాన్యులకు అతి తక్కువ ఖర్చుతో బంధుమిత్రులతో జరుపుకునే ఏ కార్యక్రమమైనా అతి చేరువలో అందించాలన్న ఆకాంక్షయే జి జి ఫంక్షన్ హాల్ అని తెలిపారు. రాబోయే రోజులలో మహిళలదే ప్రాధాన్యత ఉంటుందని యంగ్ డైనమిక్ కన్వెన్షన్ నిర్వాహకురాలు ప్రభా చౌదరిని కొనియాడారు. పట్టణానికి అతి చేరువలో సామాన్యులకు సంతోషకరంగా కనివిని ఎరగని రీతిలో జి జి కన్వెన్షన్ హాల్లో కార్యక్రమాలు చేయొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ శ్రీనివాస్ రావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మినీ ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి



నర్సాపూర్ : ఆగస్టు 25(తెలంగాణ వాణి ప్రతినిధి)

నర్సాపూర్ మండలం పెద్దచింతకుంట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మినీ ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్లాంట్‌ను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి తన వ్యక్తిగత నిధులతో ఏర్పాటు చేయడం విశేషం ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థులు స్థానిక నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై రాజిరెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ ఇప్పటివరకు తాగునీటి సమస్యతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మినీ ఆర్వో ప్లాంట్ ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించింది. ఇది విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో ఎంతో కీలకంగా మారనుంది అని అన్నారు. విద్యార్థులు స్పందిస్తూ ఇప్పటివరకు మేము బాటిల్ నీటిపై ఆధారపడాల్సి వచ్చేది ఇప్పుడు కళాశాల ప్రాంగణంలోనే స్వచ్ఛమైన నీరు లభించడం చాలా సంతోషకరం ఆవుల రాజిరెడ్డి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం భవిష్యత్తు నాకు అత్యంత ముఖ్యం ప్రభుత్వంపై మాత్రమే ఆధారపడకుండా వ్యక్తిగతంగా చేపట్టిన ఈ చిన్న ప్రయత్నం వారికి ఉపయోగపడితే అదే నాకు గొప్ప ఆనందం ఇది నా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాను అని అన్నారు. ఈ ప్లాంట్ ద్వారా కళాశాలలో రోజూ వందలాది మంది విద్యార్థులకు శుద్ధి చేసిన తాగునీరు లభించనుంది. ఇదే విధంగా అవసరమున్న ఇతర విద్యాసంస్థల్లో కూడా ఇలాంటి సౌకర్యాలు కల్పించే ప్రయత్నం చేస్తానని ఆవుల రాజిరెడ్డి గారు తెలిపారు.

## పదోన్నతి పొందిన డిఎస్పిని సన్మానించిన అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు



భీమదేవరపల్లి:ఆగస్టు 25

( తెలంగాణ వాణి) హైదరాబాద్ బేగంబజార్ లో సిఐగా విధులు నిర్వహిస్తున్న నమిండ్ల శంకర్ డీఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సోమ వారం ఆయనను మర్యాదపూర్వ కంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోమటిపల్లి గ్రామంలో దళిత సామాజిక వర్గంలో జన్మించి సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో అది కేవలం చదువు ద్వారానే సాధ్యమవు తుందనే దృఢ సంకల్పంతో ఒక మాదిగ సామాజిక వర్గంలో పుట్టి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఉన్నతమైన చదువులను అభ్యసించి,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా(సీఐ) విధులు నిర్వహి స్తూ,ఇప్పుడు డి.ఎస్.పి గా పదోన్నతి పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.యువతకు నమిండ్ల శంకర్ ఆదర్శంగా నిలిచారన్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించా రు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,పీపుల్స్ డైరీ స్పెషల్ కరస్పాండెంట్ కండె రమేష్,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్,తెలంగాణ అంబేద్కర్ సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు సాతూరు చంద్రమౌళి,ఉపాధ్యా యురాలు శోభక్క,కరుణాకర్,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో మెజారిటీ సీట్లలో సిపిఐ పోటీ

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



కరీంనగర్:ఆగస్టు 25(తెలంగాణ వాణి ప్రతినిది)

రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ కి బలం ఉన్న అన్నీ స్థానాల్లో అభ్యర్థులు పోటీ చేస్తారని, మెజారిటీ సీట్లలో గెలుపే లక్ష్యంగా సీపీఐ పని చేస్తుందని సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.కరీంనగర్ లోని సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భం గా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో తీసుకున్న నిర్ణయాలు రాబోయే ఎన్నికల్లో పార్టీ తీసుకోవాల్సిన విధానాల్ని,గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం వంటి ప్రయత్నాలు, జాతీయ మహాసభలు,రాష్ట్ర మహసభల్లో తీసుకున్న నిర్ణయా లు,రాబోయే ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన విధానాల్ని, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం, పార్టీ వందేళ్ల ఉత్సావా లు,జాతీయ మహాసభలు,రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై పార్టీ వైఖరి తదితర అంశాలను మీడియాకు వివరిం చారు.రాబోయే మున్సిపల్,జడ్పిటీసీ, ఎంపీటీసీ,సర్పంచ్,వార్డు సభ్యులకు జరిగే ఎన్నికల్లో పార్టీ బలం ఉన్న ప్రతి చోట తమ అభ్యర్థులు పోటీలో ఉంటారని తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ తో పొత్తు ఉన్నప్పటికీ స్థానిక సంస్థల్లో ఆ పార్టీ వైఖరిని బట్టి పొత్తు ఆధారపడి ఉంటుందన్నారు. పొత్తుల పేరుతో కాలయాపన చేసేది లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 26 నాడు పార్టీ వందేళ్ల ఉత్సవాల ముగింపు వేడుకలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో జరుగుతాయని తెలిపారు.ఈ వేడుకలకు జాతీయ,అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీల నాయకులు పాల్గొంటారని తెలిపారు.అందులో అంతర్జాతీయ పరిస్థితులు,కమ్యూ నిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న ఆటుపోట్లకు సంబంధించిన చర్చలు జరుగతాయన్నారు. వందేళ్ల ఉత్సవాలు రాష్ట్రంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే పార్టీ జాతీయ మహానభలు సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు పంజాబ్ రాజధాని చండీగడ్ లో జరుగనున్నాయని తెలిపారు.రాష్ట్రంలోని పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర మహాసభల్లో తీర్మాణం చేసినట్లు వెంకటరెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లాలో ఎస్ఆర్ఎస్పి వరద కాలువ ను అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి శంకుస్థాపన చేశారని,కానీ పూర్తి స్థాయిలో నిధుల కెటాయింపు చేయక,గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా ప్రాజెక్టులు పూర్తి కాలేదని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తామని చెబుతు న్నప్పటికి నిధులు లేవంటుందని, ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యం కావడం మూలంగా నిర్మాణ వ్యయం పెరుగుతున్నారు.మొదలు పెట్టినటప్పుడు 959 కోట్లతో ప్రారంభమై ప్రాజెక్టు ప్రస్తుత వ్యయం 15 నుంచి 20 వేల కోట్ల అంచనాలకు పెరిగిందన్నారు. ప్రభుత్వం వరద కాలువ పై దృష్టి పెట్టి త్వరగా పూర్తి చేయాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రైతులకు కావల్సిన యూరియ ను అందించాల్సి ఉందని,కేంద్రంతో సంప్రదింపులు జరిపి సమస్యను తొందరగా పరిష్కరించాలన్నారు. కేంద్రం పై ఒత్తిడి పెంచాలని అవస రమైతే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవాలని ప్రభుత్వాన్ని కోరారు.విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,పొనగంటి కేదారి,జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,టేకుమల్ల సమ్మయ్య,నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయిని తిరుపతి,పిట్టల సమ్మయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,బండ రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి లో 139 దరఖాస్తులు



ఆదిలాబాద్, ఆగస్టు : 25 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

ప్రజావాణి లో 139 దరఖాస్తులుప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ట్రైనీ కలెక్టర్ సలోని వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా 139 ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్. డి. ఓ. స్రవంతి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

వర్షాల వల్ల నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి



బోథ్,ఆగస్టు 25 (తెలంగాణా వాణి ప్రతినిధి):

సోమవారం రోజు బోథ్ మండలంలో బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యుని పిలుపు తెలంగాణా రాష్ట్రం లో 20 నెలల కింద సాధ్యం కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ పార్టీ పాలనా వైఫల్యాల మీద బోథ్ పట్టణ కేంద్రం లో పురవీధుల గుండా భారీ ర్యాలీతో వెళ్లి బోథ్ ఎమ్మార్వో కు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు పై వినతిపత్రం అందజేయడం జరిగినది,వారం రోజుల క్రితం భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బోరే రవీందర్, ముఖ్య అతిథి మాజీ రైల్వే బోర్డు నెంబర్ జివి రమణ,నాయకులు లాడెవర్ తుకారాం,కచ్చకాయల హరీష్,అశోక్ రెడ్డి,వెంకటేష్ మండల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన తోటి ఉపాధ్యాయులు



బోథ్,ఆగస్టు 25 (తెలంగాణా వాణి ప్రతినిధి):

బోథ్ మోడల్ స్కూల్లో ఎకనామిక్స్ బోధించే ఉపాధ్యాయుడు ఇటీవల అకాల మరణం పొందడం తో వారి కుటుంబానికి తోటి ఉపాధ్యాయులు తలా కొంచెం పోగుచేసి అశోక్ భార్య పిల్లల కు 93,460 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 102 ఫిర్యాదులు



నిజామాబాద్, ఆగస్టు 25 : (తెలంగాణ వాణి ప్రతినిధి)

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 102 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్



సుజాత నగర్ తెలంగాణా వాణి ఆగష్టు 25 :

మండలం లో గా అబ్దుల్ కలాం కాలేజీలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామం అబ్దుల్ కలాం కాలేజీలో ర్యాగింగ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.విద్యాసంస్థలలో ర్యాగింగ్ చేయడం నేరం, ర్యాగింగ్ లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని డి ఎస్పీ రహమాన్ హెచ్చరించారు.విద్యార్థులు తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే క్రిమినల్ కేసులు, విద్యాసంస్థల నుండి తొలగింపు, భవిష్యత్తులో విద్యా%-%ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు.సీనియర్లు జూనియర్లను వేధించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని హెచ్చరించారు.అలాగే, విద్యాసంస్థల యాజమాన్యం పట్ల కూడా డి ఎస్పీ రహమాన్ ఆదేశాలు జారీ చేశారు.ప్రతి కళాశాలలో యాంటీ%-%ర్యాగింగ్ కమిటీలు, స్క్వాడ్‌లు ఏర్పాటు చేయాలి.కొత్తగా చేరిన విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి.అవగాహన కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు నిరంతరంగా నిర్వహించాలి.విద్యార్థులు ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు ఎదుర్కొన్నా కళాశాల యాజమాన్యనికి లేదా నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి.ర్యాగింగ్ అనేది విద్యార్థుల వ్యక్తిగత భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని జిల్లా డి ఎస్ పి రహమాన్ స్పష్టం చేశారు.విద్యార్థుల పిర్యాదు కోసం డయల్ 100 ద్వారా పిర్యాదు చేయాలని సూచించారు.ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ ఆర్ వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎస్ఐ రమాదేవి మరియు సిబ్బంది పాల్గొన్నారు

## కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేయాలి.

### -ఎంఈఓ వెంకట్-







వికారాబాద్/ పరిగి ఆగస్టు25 (తెలంగాణ వాణి ప్రతినిధి)

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని,ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేయాలని దోమ మండల ఎంఈఓ వెంకట్, కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్యా నాయక్ అన్నారు. సోమవారం దోమ మండలంలోని "మెట్టుగడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో" విద్యార్థులకు టై,బెల్ట్, ఐడి కార్డ్, మరియు షూస్, మరియు యూనిఫాం, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు షూస్ ఇప్పించిన తండా యువకుడు చందర్ వారను వారు అభినందించారు. అనంతరం వారిని సన్మానించారు. పాఠశాలలో పలు రికార్డులను విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.అంతేకాకుండా పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు రాకేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆనంద్ తాండ పెద్దలు చందర్ రవి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురెల్లి మల్లన్న గుడిలో కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిన ప్రజలకు కనీస వసతులు కరువాయి

### సిపిఎం మండల కార్యదర్శి తాడూరు రవీందర్ డిమాండ్



కొమురవెల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి) ఆగస్టు.25

కొమురవెల్లి మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన రోడ్లనుపరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న దేవుడు అంటే తెలంగాణ రాష్ట్రంలోనే ప్రధాన దేవాలయముగా పేర ఉన్నప్పటికీ ఆదాయంలో గణనీయంగా ఉన్న టెంపుల్ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం ప్రభుత్వ ప్రజాప్రతినిధులు టెండర్లు వాళ్లకు వచ్చే కమిషన్ల మీద ఉన్న సోయి సాధారణమైన భక్తులకు కలిగే ఇబ్బందులపై ఒక్కరోజైనా పట్టించుకున్న కోకపోవడం దారుణం టెంపులు కమాన్ దగ్గర దుర్వాసన వెదజల్లుతున్న పట్టించుకోని దేవాలయ అధికారులు పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ వరకు రోడ్లు గుంతలైన ఆర్ అండ్ బి అధికారులు పర్యవేక్షణ లేకుండా రోడ్లు వేయడం గుంతలు పడితే కనీసం పట్టించుకున్న పరిస్థితులు లేవు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు ప్రత్యేకంగా కలెక్టర్ కొమురవెల్లి దేవాలయాన్ని పట్టించుకోని ఇక్కడున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ ఈ సందర్భంలోనే ప్రభుత్వాన్ని కూడా ఈ సమస్యను పరిష్కరించని ఎడల కొమురవెల్లి దేవాలయ మండల ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ప్రభుత్వం పై పోరాటాలు చేయాల్సిన పరిస్థితి వస్తదని హెచ్చరించడం జరిగింది ఈ పరిశీలన కార్యక్రమంలో తేలు ఇస్తారీ తాడూరు మల్లేశం పుల్లంపల్లి సాయిలు బక్కేల్లి బాలకిషన్ సున్నం యాదగిరి ఆరుట్ల రవీందర్ దండు శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీఠ



డోర్నకల్,ఆగస్టు 25 తెలంగాణ వాణి పత్రిక :

మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీఠం చేస్తుందని, ప్రజల సమస్యలు తెలుసుకోవడం కొరకే ఇందిరమ్మ పల్లె ప్రగతి యాత్ర చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని మల్లయ్యకుంట తండా, రావిగూడెం గ్రామంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోత్ శ్రీను, దంతేలా నవీన్, ఆధ్వర్యంలో ఇందిరమ్మ పల్లె ప్రగతి యాత్ర నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, మల్లెకుంట తండా ఉన్న పలు పరిష్కరించాలని అన్నారు, విద్యార్థులకు పాఠశాల భవనము, సిసి రోడ్లు, కొత్త విద్యుత్ స్తంభాలు సైడ్ డ్రైనేజీ, రావిగూడెం గ్రామంలోని ఉన్న సమస్యలు వీధిలైట్లు, కొత్త విద్యుత్ స్తంభాలు, నూతన గ్రామపంచాయతీ భవనం ఏర్పాటు చేయాలని, రావిగూడెం చెరువుకు కాలువల ద్వారా నీరు అందించాలని, సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు ఇంకా కొన్ని మంజూరి చేయాలని అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ నాయక్ నాయకత్వంలో, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మల్లెకుంట తండా 15, రావి గూడెం గ్రామానికి 9 ఇల్లు వచ్చినయని, మరెన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, రాబోయే స్థానిక ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వాళ్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డిఎస్ జగదీష్, బాదావత్ రమేష్ నాయక్, జిల్లా నాయకులు ఆంగోతు వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసం శేఖర్, జిల్లా దిశా కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు గూగులోత్ లాలు నాయక్, మాజీ ఎంపిటిసి శంకర్ నాయక్, పగిడిపాల వెంకటేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు కళావతి, నాయకురాలు,కొత్తపల్లి మేఘన, తేజావత్ సురేష్,హరిజ, రూపులాల్, దేవ్ సింగ్, రాంబాబు, కళ్యాణ్, గ్రామ ఉపాధ్యక్షుడు కందిపాటి మల్లేష్, దనేకుల నారాయణ,కర్నే నరేష్, ఆర్కె, మాదాల మల్లయ్య, కందిపాటి రమేష్,ఈర్ల కొండయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సమావేశం..



ఖమ్మం బ్యూరో,ఆగస్టు-25 (తెలంగాణ వాణి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు ఆలే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వారి నివాసంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశానికి ఆలయమ్స్ అఫ్ డెమోక్రటిక్ రీఫార్మ్స్, ఆధార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ఇడా శేషగిరిరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.ఎస్సీ, ఎస్టి,బీసీ,మైనార్టీ లకు న్యాయం జరగాలంటే బీసీలకు 42% రిజర్వేషన్ రావాలి అంటే అది ఆదార్ పార్టీ తోనే సాధ్యమవుతుందని అన్నారు.అందుకని రాష్ట్రస్థాయి అధ్యక్షులు ఆదార్ పార్టీని బలోపేతం చేయడం కొరకు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల,నియోజకవర్గ, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## డి ఎం ఎఫ్ టి ఆధ్వర్యంలో నూతన బోర్ శంకుస్థాపన.

### నీళ్ల హరిగోషను తీర్చిన లేళ్ల గోపాల్ రెడ్డి



జూలూరుపాడు: ఆగస్ట్ 25 ( తెలంగాణ వాణి ప్రతినిధి వీరు నాయక్): మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఎస్సీ కాలనీ, దేశ తండా. కు గత కొంతకాలం నుంచి ఈ గ్రామవాసులు నీళ్లతో అల్లాడిపోయారు. ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గ్రామ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి కి గోసను వివరించారు తక్షణమే వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ మరియు జిల్లా నాయకులు లేళ్ల వెంకట్ రెడ్డి కు సమస్యను వివరించగా ఈరోజు డిఎంఎఫ్టి ఆధ్వర్యంలో బోరు పాయింట్ ను చూసి, బోర్ వేసేందుకు సహకరించారు. కాబట్టి నీళ్ల కష్టాలు ఇకనుంచి ఉండవని కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి తప్పేది కాదని కేవలం నిరుపేద రైతుల కష్టాలను తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తుందని గోపాల్ రెడ్డి వెల్లడించారు. గ్రామపంచాయతీలో ఏ ఒక్క ఇబ్బందికరమైనవి ఉంటే తన దగ్గరకు తీసుకురావాలని, ఎలాంటిదైనా పరిష్కరించే మార్గమే చూస్తానని గ్రామ పరిధిలో అందరూ కాంగ్రెస్ పార్టీకి రాబోయే కాలంలో అండగా నిలవాలని ఆకర్షించారు. నర్సాపురం గ్రామవాసులు గోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ హారిక, ఏఈ, అస్మిక,బొర్రా నరసింహారావు,శేషయ్య, గ్రామవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు దవాఖానల్లో మందుల కొరత.

### రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులు.



డోర్నకల్, ఆగస్టు 25 తెలంగాణ వాణి పత్రిక:-

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం కోసం వెళ్లిన వారిని మా దగ్గర మందులు లేవు, అయిపోయినాయి రేపు రండి అని ప్రాథమిక ఆరోగ్య విద్యాధికారి సాద్విజ అంటున్నారని, నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారని బాధితుడు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లె పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిస్తామని ఎంతో గొప్పలు చెప్పుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ దానికి భిన్నంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాన్ని అందజేస్తున్నారు. సర్కార్ దఖానాలో మందులు కొరతతో ఇబ్బందులు పడుతున్న రోగులు. సోమవారం కొన్ని గ్రామాలకు చెందిన రోగులు వైద్యం కోసం వెళితే ఆరోగ్య కేంద్రంలో మందులు తోపాటు పలు సౌకర్యాలు లేవని వైద్య అధికారిని చెబుతూ సమాధానాన్ని దాటేస్తున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి మందులు కొరత లేకుండా,సంబంధిత జిల్లా వైద్యాధికారి స్పందించి మండల ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు లేవు.**

**- మండల వైద్యాధికారి డాక్టర్ సాద్విజ**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు లేవు,మందుల కోరుతూ ఉన్నదని,దానికి సంబంధించిన వివరాలు పై అధికారులకు పంపించాము మందులు వచ్చిన తర్వాత వైద్యం చేస్తాం అని ఆమె సమాధానం ఇచ్చారు

## మట్టి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం





చౌటుప్పల్ ఆగస్టు 25 (తెలంగాణ వాణి విలేకరి)

భారత్ సేవా సహకార ఫోరం చౌటుప్పల ఆధ్వర్యంలో బసవరాజ్ శ్రీనివాస్ సౌజన్యంతో ట్రస్ట్ సభ్యులు బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో సోమవారం పురపాలక కేంద్రంలో త్రినిటీ హై స్కూల్ వద్ద ఉచిత మట్టి వినాయకుల పంపిణీ తెలంగాణ చాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...భారత్ సేవ సహకార ఫోరం గత దశాబ్ద కాలం నుండి సమాజ సేవలు ముందుండి అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, కరోనా సమయంలో చౌటుప్పల్ లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని ఇలాంటి సంస్థలు ముందుకు వచ్చి ప్రజాసేవలో ముందుండాలని కోరారు. ప్రతి సంవత్సరం తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో మట్టి వినాయకుల పంపిణీ ఉచితంగా నిర్వహిస్తుందన్నారు. ప్రజలంతా మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. బి.ఎస్.ఎస్ ఎఫ్ సంస్థ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల, దేవి కేబుల్ అధినేత పోలో శ్రీనివాస చారి శ్రీలత దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ 107వ జయంతి వేడుకలు





హుస్నాబాద్:ఆగస్టు25 (తెలంగాణ వాణి ప్రతినిది)

మండల కమిషన్ నిర్మాత బీపీ మండల్ 107వ జయంతిని హుస్నాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తాలో బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ 1990 ప్రాంతంలో మండల కమిషన్ ను వ్యతిరేకించిన పార్టీ బీజేపీ,ఈనాడు కేంద్ర ప్రభుత్వంలో పాలన చేస్తున్నది వాళ్లే రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు వ్యతిరేకిస్తున్నారు.ప్రతి బహుజన సోదరుడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి బీసీలకు రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో విద్యా ఉద్యోగాలలో కల్పించడానికి పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ బీపీ మండల్ రెండవ జాతీయ బిసి కమిషన్ చైర్మన్ గా దేశవ్యాప్తంగా ఉన్న 3743 బిసి కులాల సామాజిక విద్య ఆర్థిక రాజకీయ తదితర పరిస్థితులను అధ్యయనం చేసి బీసీల సమగ్ర అభివృద్ధికి మండల కమిషన్ నివేదికను 11 సూచికల ప్రామాణికంగా తయారుచేసి నలభై సిఫార్సులను సూచించాడు.వీటిలో కేవలం ఒక సూచికను మాత్రమే అమలు చేయడం జరుగుతుంది ఈ రోజు తెలంగాణ బీసీ సమాజం రిజర్వేషన్ల కోసం పోరాడవలసిన అవసరం ఉందని వారు అన్నారు.ఓయూ జేఏసీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు గంపల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుల గణన చేయాలన్నారు దీనికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే స్ఫూర్తి అన్నారు.వి.పి సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మండల కమిషన్ను ఆమోదించి రిజర్వేషన్ 27% కల్పించాలని అన్నారు. తెలంగాణ గౌడ కమ్యూనిటీ సంక్షేమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు మార్క అనీల్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు బీపీ మండల్ ను ఆదర్శంగా తీసుకొని ఉద్యమించాలన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాలలో బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42% రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించి బీసీలకు న్యాయం చేయాలన్నారు లేకపోతే కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు అక్కు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వెంకటరమణ ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్ మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు జన జాగృతి సంస్థ కళా సమితి అధ్యక్షులు ముక్కెర సంపత్ పూదరి శ్రీనివాస్ గౌడ్, రాగి శ్రీనివాస్ యాదవ్ కాశ బోయిన రవీందర్ బొంగోని శ్రీనివాస్ బొమ్మ గాని హరిబాబు అల్లువోజు రవీంద్ర చారి బుర్ర రమేష్ జక్కుల రమేష్ యాదవ్ జనగోని శ్రీనివాస్ గౌడ్ బైకాని వెంకటేష్ యాదవ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలయ్య, ముప్పిడి రాజిరెడ్డి బత్తుల రవీందర్ రాజ మల్లయ్య బైరి శీను పొన్నాల వినోద్ మామిడి తిరుపతి గౌడ్ వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## జెల్లా వెంకటేశం మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

### -చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి



చౌటుప్పల్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి విలేకరి)

చౌటుప్పల్ మండలం కోయ్యలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంత్ కబీర్ జాతి అవార్డు గ్రహీత, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు జెల్లా వెంకటేశం మరణం చాలా బాధాకరమని గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కోసం ఎనలేని కృషి చేశారని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు.సోమవారం కొయ్యలగూడెం లోని రీక్కల సత్తిరెడ్డి గార్డెన్లో జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొని జెల్లా వెంకటేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో ఎల్లం బావి మాజీ సర్పంచ్ గుర్రం కొండల్, మాజీ ఎంపిటిసి కంది భూపాల్ రెడ్డి, మండల నాయకులు మాచర్ల సంతోష్ కుమార్, నాయకులు గడ్డం జయశంకర్, గుర్రం రాఘవేందర్, తోర్పునూరి లింగ స్వామి, పొట్టబతిని పురుషోత్తం, గంజి కృష్ణ, ఎర్రగుంట నరసింహ ,గుర్రం సత్తిరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లకు గౌరవ వేతనం వెంటనే ప్రకటించాలి

### జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

### ఎల్ల స్వామి గౌడ్, నిమ్మల భద్రయ్య



మొగుళ్ళపల్లి ఆగస్టు 25( తెలంగాణ వాణి ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్ల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు భత్తుల రమేష్ బాబు పిలుపుమేరకు డీలర్ల సమస్యలపై ఐదు నెలల కమిషన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అంతే కాకుండా ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టినటువంటి ఐదువేల గౌరవ వేతనం మరియు 300 కమిషన్ను పెంచాలని సెప్టెంబర్ 5వ తారీఖు లోపు పాత బకాయిలను గాని మేనిఫెస్టోలో పెట్టినటువంటి గౌరవ వేతనం గాని కమిషన్ గాని పెంచకపోతే సెప్టెంబర్ ఐదో తారీఖు నాడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒకరోజు బందు పాటించడం జరుగుతుందని అలాగే మా యొక్క డిమాండ్లురేషన్ షాపులను మినీ సూపర్ మార్కెట్ గా గుర్తించి మరిన్ని నిత్యవసర వస్తువులు పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలని మరియు మరియు . దుమ్ము దులితో తరచూ అనారోగ్యం పాలవుతున్న రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు జారీ చేయాలని బియ్యందిగుమతిచార్జీలను ప్రభుత్వమే భరించాలి రేషన్ డీలర్ చనిపోతే రేషన్ డీలర్ కుటుంబానికి దహన సంస్కారాలకు 30000 చెల్లించాలిగత పది సంవత్సరాలుగా పేరుకుపోయిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలిగోదాముల నుండి భారీ ఆన్లైన్లో వేయింగ్ కాంట( లారీ తూకం వేసి) ద్వారా రేషన్ షాపులకు సరుకులను సరుకుల పంపిణీ జరిగేలా గోదాం ప్రాంగణంలో శాశ్వతం ప్రతిపాదికన వే బ్రిడ్జి ఏర్పాటు చేయాలి.పోర్టబుల్టి సిస్టం వచ్చినందున విధానాన్ని నిలుపుదల చేసి కొత్త షాపుల ఏర్పాటు రద్దు చేయాలి.కరోనాతో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబాలకు 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అందించాలి.ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి చేపట్టే ఆథరైజేషన్ రెన్యువల్స్ ను ఇలాంటి రెన్యువల్స్ లేకుండా శాశ్వత ప్రతిపాదికన కొనసాగించాలి.. గోదాముల నుండి రేషన్ దుకాణాలకు వచ్చేసరికి బియ్యం తరుగు వచ్చి డీలర్లు నష్టపోతున్నందున తరుగుదల కింద 2% శాతం బియ్యం కోటాను అదనంగా అందించాలి. రేషన్ దుకాణాల యొక్క అద్దెను ప్రభుత్వమే భరించాలి.. ఈనెల కమిషన్ ను ఆనిలలో ఇవ్వగలరు.(2,3 నెలలుగా కమిషన్ రావాలి, కానీ రావడం లేదు)హైదరాబాదు నగరంలో "రేషన్ భవన్ నిర్మాణానికి" 1000 చదరపు గజాల స్థలం కేటాయించాలి. రేషన్ డీలర్లతో ఉన్నత విద్యావంతులైన వారికి శాఖపరమైన పదోన్నతులను కల్పించి వారి సేవలను వినియోగించుకోవాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి రమేషు, ఉపాధ్యక్షులు: సుధమల్ల బాలకిషన్, కొత్తపెల్లి పద్మ, సహాయ కార్యదర్శులు: రాకల రమేష్ బాబు, నరసయ్య, ముఖ్య సలహాదారులు బొచ్చు లక్ష్మి ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు: మంద నరేష్, దార్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana

# సినీ వినోదం



## కాంతారా ప్రీక్వెల్ ద్వారా వందకోట్లపై దృష్టి

కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన 'కాంతార' సినిమా పాన్-ఇండియా స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రం కేవలం కన్నడలోనే కాకుండా, తెలుగు స్టేట్స్‌లో కూడా భారీ విజయం సాధించింది. ఇప్పుడు ఆ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, మేకర్స్ ప్రీక్వెల్‌ని తో రాబోతున్నారు. ఈ ప్రీక్వెల్ అక్టోబర్ మొదటి వారంలో విడుదల కానుంది. అయితే అసలు హాట్ టాపిక్ ఏమిటంటే.. ఈ సినిమా కోసం మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో భారీ బిజినెస్‌ని ఆశిస్తున్నారట. ఏకంగా 100 కోట్ల మేర డీల్ గా మేకర్స్ క్వోట్ చేస్తున్నారట. ఇది మాత్రం ఒక షాకింగ్ మొత్తం అని చెప్పాలి. పార్ట్ 1 ఎంత పెద్ద హిట్ అయినప్పటికీ దానికి ప్రీక్వెల్ కూడా అదే రేంజ్ లో హిట్ అవుతుంది అని చెప్పడానికి లేదు. ఇప్పుడు వరకు పాన్ ఇండియా ఆడియెన్స్‌ని ఎ÷-జగైట్ చేసే సాలిడ్ కంటెంట్, -ట్రైలర్, ప్రోమోస్ కూడా రాలేదు. అయినప్పటికీ, మేకర్స్ భారీ బిజినెస్ ఆశిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా సినిమాలు బిజినెస్ విషయంలో అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'కాంతార ప్రీక్వెల్' కోసం ఇంత భారీ మొత్తం పెట్టడానికి డిస్ట్రిబ్యూటర్లు ముందుకు వస్తారా అన్నదే పెద్ద ప్రశ్న. మరి ఈ రూ.100 కోట్ల డీల్ నిజంగా జరుగుతుందా? లేక ఇది కేవలం మార్కెటింగ్ హైప్ మాత్రమేనా? అన్నది చూడాలి.

--------



## కొత్త తరం కథలంటే నాన్నకు ఇష్టం
## తండ్రి కమల్ గురించి శృతిహాసన్

సెలబ్రిటీలు అంటే అందరికీ ఒకే అభిప్రాయం ఉంటుంది. కోట్ల రూపాయలు సంపాదిస్తారు, లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తారు, ఖరీదైన కార్లు, బంగ్లాలు కొంటారు. నిజానికి చాలా స్టార్‌లు కూడా అలానే ఉంటారు. మార్కెట్లోకి వచ్చిన కొత్త లగ్జరీ కార్లను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తారు. కోట్ల రూపాయల విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్, బ్రాండెడ్ వస్తువులు ఇవన్నీ వారి లైఫ్‌లో భాగమే. కానీ అందరికీ ఒకే ఫార్ములా ఉండదు! విశ్వనటుడు కమల్ హాసన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని అసలు విషయం కూతు శృతి హాసన్ బయటపెట్టింది. ఆయన ఖరీదైన కార్లు కొనరు. విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్ జోలికే వెళ్లరట. ఈ విషయాన్ని ఆయన కుమార్తె శ్రుతి హాసన్ తాజాగా రివీల్ చేసింది. ఆమె చెప్పిన దానీ ప్రకారం.. 'నాన్నకి తెలిసినది ఒకటే - కొత్త కాన్సెప్ట్‌తో వచ్చే సినిమాల్లో పెట్టు-బడి పెట్టడం. టెక్నికల్ క్వాలిటీ ఉన్న కథలు అంటే ఆయనకు చాలా ఇష్టం. వాటికి అవసరమైన డబ్బు ఖర్చు చేయడంలో ఆయన ఎప్పుడూ వెనుకడుగు వేయరు. ఎందుకంటే నాన్నకు డబ్బు శాశ్వతం కాదన్న నమ్మకం ఉంది. సినిమాల ద్వారా సంపాదించిన దానికంటే పోగొట్టు-కున్నదే ఎక్కువ. కానీ ఇంట్లో చాలా సింపుల్ లైఫ్÷-టసైల్ ఇష్టపడతారు. ఖరీదైన వస్తువుల పై ఆయనకు అసలు ఆసక్తి ఉండదు. విల్లాలు, భూములు, ఫారిన్ ప్రాపర్టీస్ ఏవీ ఆకర్షణీయంగా అనిపించవు. బదులుగా, -టె-క్నాలజీకి సంబంధించిన కొత్త విషయాలు తెలుసుకోవడంలో ఎక్కువ ఆసక్తి చూపుతారు. అలాగే కొత్త ఐడియాస్, సబ్జెక్ట్స్ ఉన్న డైరెక్టర్స్‌ను ప్రోత్సహించడం ఆయనకు ప్యాషన్' అని శ్రుతి హాసన్ తెలిపింది. అంటే ఇండస్ట్రీలో చాలా మంది స్టార్‌లు సంపాదనతో పాటు- స్థిరాస్తులు కూడబెట్టుకుంటుంటే, కమల్ మాత్రం సినిమాల మీద ప్యాషన్ కోసం సంపాదన అంతా ఖర్చు చేసే వ్యక్తి అని చెప్పవచ్చు.

------------------



## కింగ్డమ్ నుంచి అన్నా ...పాట విడుదల

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం కింగ్డమ్. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించగా.. సత్యదేవ్ కీలక పాత్రలో నటించాడు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటర్-ట్రైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ సినిమా నుంచి ఎమోషనల్ సాంగ్ అన్నా అంటేనే పాట ఫుల్ వీడియోను విడుదల చేశారు. అన్నా అంటేనే.. ఉన్నానంటూనే అంటూ తన సోదరుడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎమోషనల్‌గా సాగింది ఈ పాట. ఈ పాటను కృష్ణకాంత్ రచించగా, అనిరుధ్ స్వరపరిచి స్వయంగా ఆలపించారు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ, సత్యదేవ్ అన్నదమ్ములుగా నటించారు. ఆ ఇద్దరి నేపథ్యంలో సాగే పాటే ఇది.

-------

## రామాయణ అందరికీ నచ్చి తీరుతుంది
## నచ్చలేదంటే నిర్మాణ లోపంగా భావిస్తాం
## నిర్మాత నమిత్ మల్హోత్రా ఆసక్తికర కామెంట్



బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టలలో 'రామాయణ' (దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్నది. ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటుడు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, -కైకేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమా విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా. రామాయణ చిత్రం కేవలం భారతీయ ప్రేక్షకులనే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా నిర్మిస్తున్నామని నిర్మాత నమిత్ మల్హోత్రా అన్నారు. హాలీవుడ్ నుంచి వచ్చిన గ్లాడియేటర్, అవతార్ సినిమాల మాదిరిగానే ఈ చిత్రం కూడా భారీ స్థాయిలో ఉండబోతుందని తెలిపాడు. అయితే ఈ సినిమా ఎంత భారీగా తెరకెక్కించిన కూడా హాలీవుడ్ ప్రేక్షకులకు నచ్చుకుంటే ముమ్మాటికి అది మేకర్స్ తప్పేనని నమిత్ మల్హోత్ర తెలిపాడు. అప్పుడు ఈ సినిమా ఇంకా బాగా చేసి ఉండాల్సింది అనుకుంటానని నమిత్ తెలిపాడు.

------

## ఎన్టీఆర్ స్ఫూర్తితో శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించా
## తల్లి డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర కామెంట్స్

ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పై నటి శ్రీలీల తల్లి, డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించేందుకు ఎన్టీఆర్ స్ఫూర్తి అని తెలిపారు. జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్‌షోలో శ్రీలీల, స్వర్ణలత పాల్గొన్నారు. బాల్యంలో ఎన్టీఆర్ కూచిపూడి నృత్య ప్రదర్శనకు సంబంధించిన ఫొటోని డిస్‌ప్లే చేయగా.. స్వర్ణలత నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.నాకు అమ్మాయి పుడితే డ్యాన్స్ నేర్పించాలని నిర్ణయించుకున్న క్షణాల్ని గుర్తుచేసే ఫొటో ఇది అని తెలిపారు. అప్పుడు ఎన్టీఆర్‌తో మీరు మాట్లాడారా? అని అడగ్గా.. 1997లో లాస్‌ఏంజెలెస్‌లో జరిగిన 'తానా' సభల్లో మాట్లాడా. అనుకున్నట్టే శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించానని స్వర్ణలత తెలిపారు. తాను తెలుగు, కన్నడ, హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడగలనని, కొత్త భాష నేర్చుకోవడం ఎప్పుడూ ఆసక్తే అని శ్రీలీల ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'కెరీర్‌లో దూసుకెళుతున్నావ్. వేరే హీరోయిన్ల అవకాశాలు కూడా తీసుకుంటు-న్నావ్' అని జగపతి బాబు సరదాగా అన్నారు. ఈ ఎపిసోడ్ ఓటీటీ- 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది. తొలి ఎపిసోడ్‌లో ప్రముఖ నటు-డు నాగార్జున సందడి చేసిన సంగతి తెలిసిందే.ఇటీ-వల 'జూనియర్' మూవీతో ప్రేక్షకులను పలకరించిన శ్రీలీల.. 'మాస్ జాతర', 'పరాశక్తి' 'ఉస్తాద్ భగత్‌సింగ్' తదితర చిత్రాల్లో నటిస్తున్నారు. ఎన్టీఆర్ కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందిన సంగతి తెలిసిందే.

Printed. Published and 0wndn by: JERIPOTHULA SAMPATH,PRINTED AT SRI BALAJI, H.NO: 4-485, TILAK ROAD, DIST: KARIMNAGAR-505 001( TELANGANA) PUBLISHED AT H.NO: 3-6-307, SUBHASH NAGAR, KARIMNAGAR, MDL, DIST: KARIMANAGR-505 001(T.S), EDITOR: JARIPOTHULA SAMPATH ,RNI,NO.APTEL/2012/53127 CELL:9912758107 Email:telanganavani1@gmail.com